www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -167 బుధవారం17 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు 20మందికి నియామక పత్రాలు అందచేత




2లో.

## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది
# విదేశీయుల బహిష్కరణ

- మాదకద్రవ్యాల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం భారీ చర్యలు
- ఎన్‌సీబీ నివేదిక ఆధారంగా కేంద్ర హోం శాఖ నిర్ణయం
- జాబితాలో బంగ్లాదేశ్, నైజీరియా, మయన్మార్ దేశీయులు
- కొత్త వలస చట్టం నిబంధనల ప్రకారం బహిష్కరణ ప్రక్రియ
- ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విదేశీయులు

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మిగతాది 2లో...



# సమాజంలో మహిళల పాత్ర కీలకమైనది



- మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి
- సవాళ్లు ఉన్నా..విధి నిర్వహణలో సమర్థంగా రాణింపు
- మహిళా ఉద్యోగుల సమస్యలపై 22న రౌండ్ టేబుల్ సమావేశం
- సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, సురేఖ

హైదరాబాద్ **సెప్టెంబర్16 ప్రజావినికిడి** సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు . సీతక్క, కొండా సురేఖ లు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. మిగతా 2లో...

## మందుల రీ-లేబులింగ్ తప్పనిసరి కాదు

- మందుల రీ-లేబులింగ్‌పై ఫార్మా కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఊరట
- మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

హైదరాబాద్**సెప్టెంబర్16 ప్రజావినికిడి**
ఫార్మాస్యూటికల్ రంగానికి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. కొన్ని వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లను ఇటీవల తగ్గించిన నేపథ్యంలో, మార్కెట్లో ఇప్పటికే ఉన్న మిగతాది 2లో...



2లో.

## బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

### 1xBet బెట్టింగ్ యాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు సమన్లు
- నటుడు సోనూ సూద్‌ను కూడా విచారణకు పిలిచిన అధికారులు
- గతంలో శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను ప్రశ్నించిన ఈడీ



2లో.

## కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

- తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..
- జీఎస్టీపై దృష్టి సారించిన తెలంగాణ బీజేపీ
- ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ నియామకం
- కమిటీలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,
- ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబుకు చోటు



2లో.

# తెలంగాణలో అసమర్థపాలన

### నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు

### మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై కేటీఆర్ విమర్శలు ఆగ్రహం

హైదరాబాద్**సెప్టెంబర్16 ప్రజావినికిడి**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతాది 2లో...



## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

- ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



హైదరాబాద్**సెప్టెంబర్16 ప్రజావినికిడి** జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోమిగతాది 2లో...

## సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

### కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండండి

: సైన్యానికి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



**సెప్టెంబర్16 ప్రజావినికిడి**
సాంప్రదాయ యుద్ధ పద్ధతులకు కాలం చెల్లాయని, ఇకపై దేశం ఎదుర్కోబోయేది సమాచార, సైద్ధాంతిక, పర్యావరణ, జీవ సంబంధిత యుద్ధాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. మిగతాది 2లో...

## సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

- మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
- సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష
- రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



2లో.

# కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

## తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..

హైదరాబాద్**సెప్టెంబర్16 ప్రజావినికిడి**
తెలంగాణలో జీఎస్టీపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించేందుకు బీజేపీ నడుం బిగించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న జీఎస్టీ సంబంధిత నిర్ణయాలను క్షేత్రస్థాయికి బలంగా చేరవేసే లక్ష్యంతో ఆరుగురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందరరావు మంగళవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు బొమ్మ జయశ్రీ, క్రాంతి కిరణ్, పోరెడ్డి కిశోర్ రెడ్డి, హనుమాండ్లు కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానంలో ఎప్పటికప్పుడు చేస్తున్న మార్పులు, వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడమే ఈ కమిటీ యొక్క ప్రధాన విధి అని తెలుస్తోంది. జీఎస్టీపై ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు ఈ కమిటీ వ్యూహాత్మకంగా పనిచేయనుంది.

# డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ

(మొదటి పేజి తరువాయి)
నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది.
ఈ జాబితాను ఇప్పటికే హోం మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత ఏజెన్సీలకు అందజేసినట్లు సమాచారం. బహిష్కరణకు గురికానున్న వారిలో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాలకు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో అదుపులో ఉన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంలోని నిబంధనల ప్రకారం వీరిని వారి సొంత దేశాలకు పంపించే ప్రక్రియను చేపట్టనున్నారు.

# బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

**సెప్టెంబర్16 ప్రజావినికిడి**
అక్రమ బెట్టింగ్ యాప్ '1%xBet%'కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ప్రశ్నించిన అధికారులు.. తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, ప్రముఖ నటుడు సోనూ సూద్‌లకు సమన్లు జారీ చేశారు. ఈ నెలలోనే వారిని విచారించేందుకు ఈడీ సిద్ధమైంది.
ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 22న రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూ సూద్ విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేసినందుకుగాను వారి ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాలపై అధికారులు ఆరా తీయనున్నారు. కాగా, ఈ కేసులో భాగంగా బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి మంగళవారం తమ పత్రాలను ఈడీ అధికారులకు సమర్పించారు.ఈ విషయంపై వారి తరఫు న్యాయవాది శశి కౌశిక్ మాట్లాడుతూ, "వారు సమర్పించినవి సాధారణ పత్రాలు మాత్రమే. అందులో ముఖ్యమైనవి ఏమీ లేవు. విచారణలో భాగంగా అధికారులు వారి కాంటాక్టులను ధృవీకరించుకుంటున్నారు. ఇది కేవలం దర్యాప్తులో ఒక సాధారణ ప్రక్రియ మాత్రమే" అని వివరించారు.1%ఇదీవ్% బెట్టింగ్ యాప్ కార్యకలాపాల్లో భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ ఆరోపణలు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ యాప్‌కు ప్రచారకర్తలుగా వ్యవహరించిన ప్రముఖులపై దృష్టి సారించింది. గతంలో భారత మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు. సైప్రస్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థపై ఇప్పటికే యూకే, అమెరికా, రష్యా, స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఆర్థిక అవకతవకల ఆరోపణలతో నిషేధం అమల్లో ఉంది. గతేడాది సంచలనం సృష్టించిన 'మహాదేవ్ సట్టా యాప్' కుంభకోణం తరహాలోనే ఈ కేసులో కూడా పలువురు సెలబ్రిటీల ప్రమేయం బయటపడటం గమనార్హం.

# మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు

## 20మందికి నియామక పత్రాలు అందచేత

హైదరాబాద్,**సెప్టెంబర్16 ప్రజావినికిడి**



హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ- గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025లో ఆయన ప్రసంగించారు.ప్రస్తుత కాలంలో యుద్ధాలు ఎప్పుడు, ఎలా మొదలవుతాయో ఊహించడం చాలా కష్టమని రాజ్‌నాథ్ అన్నారు. "యుద్ధం రెండు నెలలు జరగొచ్చు, ఏడాది లేదా ఐదేళ్లయినా కొనసాగవచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మన సైనిక సామర్థ్యం సరిపడా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సంఘర్షణల నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న సైన్యం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత అయిన 'సుదర్శన చక్ర' వ్యూహాన్ని నిర్మించేందుకు కమాండర్లు చొరవ తీసుకోవాలని రాజ్‌నాథ్ కోరారు. ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వాస్తవిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకు మధ్యకాలిక, పదేళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన 'జై' (జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) మంత్రం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు.ఆత్మనిర్భరత అనేది కేవలం నినాదం కాదని, అది మన దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి అత్యంత కీలకమైన అవసరమని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం మన బలం, వ్యూహం, స్వావలంబనకు నిదర్శనమని కొనియాడారు. రక్షణ రంగంలో భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి కోసం ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థలతో మరింత లోతైన భాగస్వామ్యం అవసరమని ఉద్ఘాటించారు.

# మందుల రీ-లేబులింగ్ తప్పనిసరి కాదు

(మొదటి పేజి తరువాయి)
మందుల ప్యాకెట్లపై కొత్త ధరల స్టిక్కర్లను తప్పనిసరిగా అంటించాలన్న నిబంధనను రద్దు చేసింది. సెప్టెంబర్ 22లోపు మార్కెట్లోకి విడుదలైన స్టాక్‌ను వెనక్కి పిలవడం లేదా రీ-లేబులింగ్ చేయడం తప్పనిసరి కాదని ఫార్మాస్యూటికల్స్ విభాగం స్పష్టం చేసింది.
ఈ నెల ప్రారంభంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వైద్య పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ మార్పు నేపథ్యంలో, మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను రీ-లేబుల్ చేయడం ఆచరణ సాధ్యం కాదని, ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని ఫార్మా పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) ఒక కీలక ప్రకటన జారీ చేసింది.పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేకుండా, సవరించిన ధరలతో కూడిన జాబితాను కంపెనీలు జారీ చేస్తే సరిపోతుందని తెలిపింది. ఈ కొత్త ధరల జాబితాను డీలర్లు, రిటైలర్లతో పాటు రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు, ప్రభుత్వానికి అందించాలని సూచించింది. రిటైలర్లు తమ వద్ద ఆ జాబితాను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. దీనివల్ల మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండవని, రోగులకు మందుల కొరత ఏర్పడదని ప్రభుత్వం భావిస్తోంది.
మరిన్ని సంస్కరణలు అవసరం: ఏఐఎంఈడీ
జీఎస్టీలో మరిన్ని సంస్కరణలు చేపట్టాలని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైస్ ఇండస్ట్రీ (ఏఐఎంఈడీ) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రిఫండ్లలో ఉన్న పరిమితులు, ఇన్వర్టెడ్ డ్యూటీ సమస్యలను పరిష్కరించాలని కోరింది. సర్వీసులు, క్యాపిటల్ గూడ్స్‌పై చెల్లించిన ఐటీసీకి కూడా రిఫండ్ అనుమతించాలని, ఇన్‌పుట్స్‌పై ఒకే విధంగా 5 శాతం జీఎస్టీ విధించాలని సూచించింది.
ఏఐఎంఈడీ ఫోరమ్ కోఆర్డినేటర్ రాజీవ్ నాథ్ మాట్లాడుతూ, "ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఇన్‌పుట్స్‌పై చెల్లించిన జీఎస్టీకి పూర్తి రిఫండ్ ఇస్తున్నారు. దీనివల్ల వ్యాపారాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయి. మన దేశంలోనూ ఇలాంటి సంస్కరణలు తీసుకువస్తేనే ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గుతాయి... 'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం అవుతుంది" అని అభిప్రాయపడ్డారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

## మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి - సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

### రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



హైదరాబాద్**సెప్టెంబర్16 ప్రజావినికిడి** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సీఎం అభినందనలు



హైదరాబాద్**సెప్టెంబర్16 ప్రజావినికిడి ::** 7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర కీలకమైనది

(మొదటి పేజి తరువాయి)
మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని, మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలు.. రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు- చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇటీ-వలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

(మొదటి పేజి తరువాయి)
ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

# తెలంగాణలో అసమర్థపాలన

(మొదటి పేజి తరువాయి)
గతంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. నాలాల్లో బలి అయిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం17 సెప్టెంబర్ 2025

# గొర్రెలు,మేకల దొంగల ముఠా అరెస్ట్..

**షాద్ నగర్ లో ఏడుగురు ముఠా సభ్యుల రిమాండ్..**

**రెండు జిల్లాలలో భారీగా మేకల,గొర్రెల దొంగతనం..**

**రూ.2.62 లక్షల నగదు,నాలుగు వాహనాలు,7 మొబైల్ లు,4 కార్లు స్వాధీనం..**


**మీడియా సమావేశంలో షాద్ నగర్ ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ వెల్లడి..**

**జల్సాల కోసం చిల్లర దొంగతనాల వైపు యువత..**

**దొంగతనాలకు తెర దించిన షాద్ నగర్ పోలీసులు..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కార్లు వేసుకొని సాయంత్రం వేళ సరదాగా బయటికి వెళ్లాలి..మేకలు,గొర్రెల గుంపులు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతకాలి..అర్ధరాత్రి అటాచ్ చేసి సైలెంట్ గా దోచేయాలి.. జియాగూడ మార్కెట్ కు తీసుకువెళ్లి అమ్మేయాలి..చిల్లర దొంగతనాలకు అలవాటు పడ్డ యువత ఒక ముఠాగా మారి చేస్తున్న ఈ ఆగడాలకు షాద్ నగర్ పోలీసులు తెరదించారు.రెండు జిల్లాలలో వివిధ చోట్ల దొంగతనాలకు పాల్పడ్డ ఈ ముఠా కు సంబంధించిన వివరాలను ఏసీపీ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయ్ కుమార్ మీడియా సమావేశంలో తెలియజేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలంతో పాటు,కర్ణాటక, హైదరాబాదులోని పహాడీ షరీఫ్ ప్రాంతానిలకు చెందిన మహమ్మద్ ఫిరోజ్ (24),అబ్దుల్ కలీం (25),మొహమ్మద్ సోహెల్ (24),షేక్ రవూఫ్ (23),మహమ్మద్ జమీర్ (26),మహమ్మద్ ఆరిఫ్ (25),షేక్ హసీనుద్దీన్ (22),కోయల్ కార్ సాయికిరణ్ (30)లు ఈ దోపిడీ ముఠాలోని సభ్యులు.చిన్నతనం నుంచి చెడు స్నేహాలకు అలవాటు పడి మత్తుపదార్థాలకు బానిసలైన ఈ యువకులు డబ్బు కోసం ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. ఇందుకోసం నాలుగు వాహనాలను తమకు అందుబాటులో పెట్టుకున్నారు.ఆయా వాహనాలలో రోజు తిరిగి మేకలు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతికి రాత్రి కాగానే ఒక డీసీఎం తీసుకుని వెళ్లి మేకలను అందులో ఎక్కించి జియాగూడ మార్కెట్లో అమ్మి వేయడం వీళ్లు దినచర్యగా పెట్టుకున్నారు.ఈ క్రమంలోనే షాద్ నగర్ పరిధిలో చించోడులో 28,వెలిజర్లలో 8,చౌదరిగుడాలో 8, ఎల్కిచర్లలో 23,కొందుర్గు మండలం తంగెడపల్లిలో 8, వెంకిర్యాలలో 9,పరిగి మండలంలో కోటివాడలో 12,సుల్తాన్ పూర్ లో 30,దోమ మండలం వుదంతారావు పల్లి లో 15,జధిరసం పల్లిలో ఆరు మేకలు,గొర్రెలను దొంగిలించారు.ఇదే రీతిన ఈనెల 14వ తేదీన పురపాలక పరిధిలోని సోలిపూర్ వద్ద దొంగతనానికి పాల్పడుతుండగా షాద్ నగర్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు.శంషాబాద్ డిసిపి రాజేష్ పర్యవేక్షణలో సాగిన ఈ విచారణ సిపిఎస్ డిసిపి ముత్యంరెడ్డి, అడిషనల్ డీసీపీ పూర్ణచంద్రరావు,శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్,శ్రీలక్ష్మి ల నేతృత్వంలో



విచారణ కొనసాగింది.షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయ్ కుమార్,డిటెక్టివ్ సిఐ వెంకటేశ్వర్లు లో ఆధ్వర్యంలో ఎస్సై లు పవన్ కుమార్,అవినాష్ బాబు, శ్రీనివాస్, భూపాల్,శివారెడ్డి, సిబ్బంది కుమార్, మహేందర్, జాకీర్,నవీన్,రమేష్, రవి,భీమయ్య, రవీందర్, కరుణాకర్,మోహన్ లాల్,జాకీర్, రాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు

## షాద్ నగర్ మున్సిపల్ 8 వార్డు లో రూ. 80లక్షల రూపాయలు లతో వివిధఅభివృద్ధి పనులను ప్రారంభించన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటీ 8 వార్డు అయ్యప్ప కాలని,ఆర్టీసీ కాలనీ లో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా మంజూరైన 80 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల పనులకు.శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, గ్రంధాలయం కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి,నేతలు,అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,వర్ష గౌడ్,జయ ప్రకాష్,అందే మోహన్ ముదిరాజ్,అందే శ్రీకాంత్ ముదిరాజ్,కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్(అప్పి)మాధవలు,అర్జున్ లక్మన్,దిలీప్, చంద్రశేఖర్,రవితేజ,శ్రీశైలం గౌడ్,మసూద్ ఖాన్ శ్రీనివాస్,నాగమణి కాలనీ వాసులు సాయి కృష్ణ,దాసా కృష్ణయ్య, అనిల్ కుమార్,అరుణ్,శేఖర్, దుద్దు రాజు,కోట లింగం,రఘు, సాయిరామ్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడులు వర్ధిల్లాలి..

**సమాన విద్య సాధ్యం చేయాలి.. సీడీని ఆవిష్కరించిన పలువురు వక్తలు..**




**ప్రజావినికిడి, (నాంపల్లి):** భారతీయ విద్యార్థి రిజర్వేషన్ సమితి, ఆన్ టీవీ సంయుక్త ఆధ్వర్యంలో చదువులమ్మ చైతన్య యాత్ర పేరుతో ఒక విన్నూత్న కార్యక్రమం జరిగింది.నగరంలోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఈ కార్యక్రమానికి వేదికైంది.ఈ కార్యక్రమంలో తొలి అడుగుగా చైతన్యవంతమైన 10 పాటలను ఆవిష్కరించారు. ఏ.ఎస్.రెడ్డి సంగీత సారధ్యంలో ఆన్ టీవీ అధినేత ఎస్.బీ.ఎన్. చారి(బాలు)రచించిన పాటలు ఆలోచింపజేశాలా ఉన్నాయి.. ఆహుతులను ఆకట్టుకున్నాయి.. చావువు యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పాయి..ప్రభుత్వ బదులు ఎందుకు బ్రతకాలో కార్పొరేట్ విద్యావ్యవస్థ ఎలా పీక్కుతింటోందో..? సామాన్య, మధ్యతరగతి,పేద విద్యార్థుల జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో..? తల్లిదండ్రులు, ప్రభుత్వాల కర్తవ్యం ఏమిటో..? తెలియజెప్పేలా సాహిత్యం సాగింది. మాజీ పార్లమెంట్ సభ్యులు,టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, సంఘసేవకులు నక్కా శ్రీనివాస్ యాదవ్, తదితర ప్రముఖుల చేతుల మీదుగా పాటల సీడీ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది..ఒక్కో పాట ఒక్కో ఆణిముత్యం అంటూ వక్తలు ముక్తకంఠంతో కొనియాడారు.ఈ పాడిపాటలే కాకుండా శతాధిక పాటలు విడుదలచేసే ప్రయత్నం చేస్తున్నామని నిర్వాహకులు ప్రకటించారు.హాజరైన వక్తలు విద్య,దాని ప్రాముఖ్యత,కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ, ప్రభుత్వాలు, తల్లిదండ్రుల కర్తవ్యం తదితర అంశాలపై కూలంకుషంగా ప్రసంగించారు.

## తెలంగాణ సాయుధ రహితంగా పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం..

**భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలి - సిపిఐ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నాడు జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తిని కొనసాగిద్దాం భవిష్యత్తు ఉద్యమాలకు బాటలు వేద్దాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. షాద్ నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో జరిగిన తెలంగాణ వార్షికోత్సవ నియోజకవర్గ సభ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను అధ్యక్షతన జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యమాట్లాడారు.

నాడు తెలంగాణ సమాజం విముక్తి కావాలని లక్షల ఎకరాల భూములు పేదలకు దక్కాలని గ్రామాలను విముక్తి చేయాలని పోరాడిన విప్లవ యోధులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపిన వీరులు ఎందరో ప్రాణాలు అర్పించి నడిపిన సాయిధ పోరాటాన్ని నేడు బిజెపి నాయకులు వక్రీకరించి నిజాము రాజు ముస్లిం కాబట్టి పోరాడింది హిందువులని చరిత్రను వక్రీకరించే పద్ధతిలో మాట్లాడడం సరైనది కాదని సాయుధ పోరాటంతో మీకు ఏమిటి సంబంధం అని



ఆయన బిజెపి నాయకులను ప్రశ్నించారు

గ్రామ గ్రామాన తెలంగాణ సాయుధ పోరాటం యొక్క స్ఫూర్తిని కొనసాగించే పద్ధతిలో మన పోరాటాలు ఉండాలని షాద్ నగర్ నియోజకవర్గ కమిటీ నిర్మాణం పైన అభివృద్ధి పైన దృష్టి పెట్టి పనిచేస్తే బలపడే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

ఈ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దానికి జిల్లా పార్టీ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలియజేశారు.

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, నియోజకవర్గంలో వందలాది పరిశ్రమలు ఉన్నాయని లక్షలాదిమంది కార్మికుల పనిచేస్తున్న వారికి ఎలాంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని భవిష్యత్తులో కార్మికోరుగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

సిపిఐ పార్టీ నియోజకవర్గ కమిటీ తరఫున ప్రజా సమస్యల మీద భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిద్దామని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపును ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుద్దుల జంగయ్య మండల కార్యదర్శులు ఎండి షకీల్,గోవింద్ నాయక్ నర్సింహ గడ్డం జంగయ్య,వెంకటేష్,లింగం నాయక్,చంద్రబాబు ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ సీపీఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలకు అండగా మీ వెంటే..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.. - జేపీ దర్గాలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు..**

**హాజరైన మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మహమ్మద్ ఇబ్రహీం**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం సహకారంతో కట్టుబడి ఉంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే, చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మిలాద్ ఉన్ నబి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానికులు దర్గావాసులు తదితరులు మిలాద్ ఉన్ నబీ వేడుకల ఉత్సవాలు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తోపాటు కొత్తూరు మాజీ జెడ్పిటిసి



శ్యాంసుందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం తదితరులు హాజరయ్యారు.అనంతరం జహంగీర్ బురాన్ బాబాలకు దట్టిలతో మొక్కులు చెల్లించారు.

సూర్యచంద్రులు ఉన్నట్లుగానే ముస్లిం మైనార్టీ సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా వారు అన్నారు.మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకొని మహా తాత్వికవేత్త సామాజికవేత్త ముస్లిం సమాజ నిర్మాణవేత్త మహమ్మద్ ప్రవక్త నడిపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిస్తే సమాజం బాగుపడుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు.

## రజకుల అభివృద్ధికి కృషి..: మంత్రి పొన్నం ప్రభాకర్

**సెక్రటేరియట్ లో గ్రేటర్ హైదరాబాద్ రజకుల అభివృద్ధి,సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



ప్రజావినికిడి,(షాద్ నగర్)మంగళవారం రోజు హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో గ్రేటర్ హైదరాబాద్ రజకుల అభివృద్ధి,సంక్షేమం పై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షత ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం లో గ్రేటర్ హైదరాబాద్ లో ధోబీ ఘాట్ ల నిర్వహణ, అభివృద్ధి,అలాగే మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేకంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,ధోబీ ఘాట్ల శాశ్వత స్థలాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి మంజూరైన నిధులను వాడుకొని త్వరిత గతిన పనులు చేపట్టాలని కోరారు. రజక సంఘం ప్రతినిధుల విజ్ఞప్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని హైదరాబాద్ కలెక్టర్ ని ఆదేశించారు.ఈ సభలో షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,ఎన్నో ఏండ్లుంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన,బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాల మాయ దేవి,తెలంగాణ రజక సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ ఎండీ చంద్రశేఖర్,అదనపు సంచాలకులు ఆశయ్య,ఆర్డీఓ రామకృష్ణ,

రజక సంఘం ప్రతినిధి నరసింహ,కోట్ల శ్రీనివాస్,సంపత్,తదితరులు పాల్గొన్నారు

## 17వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే తెలంగాణ విమోచన దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్,కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి,గజేంద్ర సింగ్ శెకావత్,బండి సంజయ్ కుమార్ తో పాటు కేంద్ర హోమ్ శాఖ మంత్రి హాజరుకానున్నారు.ఉదయం 8 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ,అమరులకి ఘన నివాళులర్పణతో వేడుక ప్రారంభమవుతుందని విమోచన దినోత్సవం కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.ప్రజల సహకారంతో ఈ వేడుకను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

విమోచన దినోత్సవం విజయవంతం కావడానికి ఎరుపాటుల అంజి రెడ్డి ఎమ్మెల్సీతో కలిసి అన్ని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించామని ఆయన వెల్లడించారు.తెలంగాణ త్యాగ వీరులను స్మరించుకుంటూ, తెలంగాణ ప్రజలందరూ ఈ వేడుకలో భాగస్వాములు కావాలని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.



## సెప్టెంబర్ 17ను తెలంగాణా విమోచన దినోత్సవంగా

# రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలి

**నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల చరిత్రను పార్టీ అంశాలలో చేర్చాలి**

**తెలంగాణా విమోచనంలో కీలకపాత్ర వహించిన సర్దార్ వల్లభాయ్ విగ్రహాన్ని గుజరాత్ తరహా తెలంగాణాలో ప్రతిష్ఠించాలి**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు "నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి"**

**సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించే విమోచన దినోత్సవ ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొనండి**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** నగరంలోని కూకట్ పల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,ఈసందర్భంగామాట్లాడుతూ,సెప్టెంబర్ 17ను తెలంగాణా విమోచన దినోత్సవంగా సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.సుధీర్ఘ పోరాటం తర్వాత దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే,13నెలల తర్వాత రజాకార్ల ఆకృత్యాలకు వ్యతిరేకంగా ఎంతో మంది పోరాటం చేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా 1948 సెప్టెంబర్ 17న తెలంగాణా కు విమోచనం లభించిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన దినోత్సవం అని ప్రకటించడం అనేది కేవలం ఎంఐఎం ను సంతృప్తి పరచడం కోసం మాత్రమే అని,తెలంగాణా విమోచనం కోసం ఎంతో మంది అమరులయ్యారని వారి త్యాగాలని గుర్తించడానికి చిత్తశుద్ధి లేదని తెలంగాణా సమాజం భావిస్తుందని అన్నారు.ఆనాటి రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వి వారసత్వానికి సంబంధించిన పార్టీ ఎంఐఎం పార్టీ అని అన్నారు.గతంలో కెసిఆర్ ప్రభుత్వం కూడా విమోచన దినోత్సవాన్ని జరపలేదని,తెలంగాణా తుది దశ ఉద్యమం లో కూడా సెప్టెంబర్ 17 చరిత్ర ను మాట్లాడినా విమోచన దినోత్సవాన్ని జరుపకుండా కెసిఆర్ ప్రభుత్వం ఎంఐఎం ను సంతృప్తి పరిచారని అన్నారు.తెలంగాణా విమోచనం లో కీలక పాత్ర వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని గుజరాత్ తరహా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో ప్రతిష్టించాలని డిమాండ్ చేసారు.బబిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వం లో గత మూడు సంవత్సరాలుగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అలాగే కేంద్ర బొగ్గు ఘనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి నేతృత్వంలో విమోచన దినోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు.అదేవిధంగా ఈ సంవత్సరం కూడా సెప్టెంబర్ 17 ఉదయం 8:30 లకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో విమోచన దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని ఈ ఉత్సవాలలో తెలంగాణా వాదులు, తెలంగాణా అమరవీరుల అభిమానులు యువత పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా గతంలో కెసిఆర్ ప్రభుత్వం హైదరాబాద్ చరిత్ర ను నేటి యువతకు తెలియకుండా వ్యవహారించిందని,కనీసం ఈ ప్రభుత్వమైన సెప్టెంబర్ 17 ను తెలంగాణా లో అధికారికంగా జరపాలని అన్నారు.సెప్టెంబర్ 17న తెలంగాణా విమోచన దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా జరగబోయే ఉత్సవాలలో తెలంగాణా వాదులు యువత పెద్ద ఎత్తున పాల్గొనాని అన్నారు.ఉత్సవాలలో ముఖ్య అతిధులుగా రాజునాథ్ సింగ్,కేంద్ర బొగ్గు ఘనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి,కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ శెఖావత్,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, పాల్గొనమన్నారని అన్నారు.

## జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ తిమ్మాపూర్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని రామ్ మందిరంలో బాలరాజ్ మాస్టర్ నిర్వహించిన స్టేట్ లెవెల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ 2025 ఛాంపియన్షిప్ నిర్వహించినారు అందులో రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల,మున్సిపాలిటీ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి మెడల్స్ ని సాధించినారు.

మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు శివ,గీతేశ్వర్,వాసుదేవ్,సంజయ్

రెండవ స్థానంలో హర్ష,అవినాష్, మీనా,మూడవ స్థానంలో ప్రశాంత్,శ్రీ వర్ధన్,రహిమత్అలీ కైవసం చేసుకున్నారు. గెలిచిన విద్యార్థులకు తాంద్ర విశాల మేడం చేతుల మీదుగా మెడల్స్ ని అందుకున్నారు.తాంద్ర విషయాల మేడం మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే చాలా అవసరం అని చెప్పారు గెలిచిన విద్యార్థులను కరాటే మాస్టర్ శివకృష్ణ గౌడ్ ని అభినందించారు.

## కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):** సెప్టెంబర్ 16,కల్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద రాజేంద్రనగర్ మండలంలోని లబ్దిదారులకు 184షాదీముబారక్, 92 కల్యాణ లక్ష్మి, మొత్తం 276చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ ఎమ్మార్వో,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,డివిజన్ అధ్యక్షులు పార్టీ నాయకులు లబ్ధిదారులు, తహసీల్దార్,సిబ్బంది ఉన్నారు.

# సెప్టెంబర్ 19న చలో ఇందిరా పార్క్

**పార్టీలకు అతీతంగా ఐక్య లంబాడీల ఆత్మగౌరవ సభ**

**లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం**

**ఖబడ్దార్ తెల్లం వెంకట్రావు,సోయం బాబు రావు**

**అన్నదములుగా ఉంటున్న మా లంబాడీల ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబు రావు వారిని వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి**

**లేనియెడల స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతాం**

**లంబాడీలు రాజ్యాంగబద్ధంగా ఎస్టీలుగా గుర్తించబడ్డారు**

**లంబాడీల ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలి**

**ఎస్టీ నుండి లంబాడీలను తొలిగించడం ఎవ్వరి తరం కాదు.**

**బ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుంది**

**భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండే ఆర్టికల్ 342 ప్రకారం లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారు**

**ఎల్ హెచ్ పి ఎస్ కేశంపేట మండల అధ్యక్షులు జరుపుల రాజు నాయక్**



ప్రజావినికిడి,(షాద్ నగర్):లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల సెప్టెంబర్ 19 న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ కేశంపేట మండల అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్ కోరారు.సుగాలి, లంబాడీ,బంజారాలు ఒక్కటేనని గుర్తించి 20 సంవత్సరాలు నష్టపోయిన లంబాడీలను 1976 ఏరియా రిమూవల్ రెస్ట్రిక్షన్ యాక్ట్ ద్వారా ఎస్టీలుగా రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్లో 14 మెజార్టీతో బిల్లు పాసై రాష్ట్రపతి అమోదం ద్వారా గుర్తించబడ్డారని. రాజ్యాంగబద్ధంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై అన్నదమ్ముల కలిసి మెలిసి ఉన్న గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ ప్రయోజనంకోసం తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే భద్రాచలం, సోయం బాపురావు మాజీ ఎంపీ అదిలాబాద్ లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇలాంటి తప్పుడు ప్రచారాలు మనుకోవాలని రాజకీయ లబ్ధి కోసం ఐక్యంగా ఉన్న గిరిజన తెగల మధ్య అనిచ్చితిని,వైరాలను సృష్టిస్తున్నారని ఇలాటి తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని వీరి వల్ల గతంలో ఏజెన్సీలో స్థానిక గిరజన నిరుద్యోగులకు 100% ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్.3 నీ కొట్టివేయడం జరిగిందని,గిరిజన చట్టాలు పాలకులు,అధికారుల నిర్లక్ష్యం అగ్రవర్ణాలు దోపిడి వల్ల 1/70 5వ షెడ్యూల్,అమలకు నోచుకోవడం లేదని ఏజెన్సీ ఖనిజ సంపదను దోచుకునే ప్రయత్నంలో ఐక్యంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూన్నారని అన్నారు.వీరి వెనుక ఉండి నడిపించే అదృశ్య శక్తులు ఎవరో లంబాడ సమాజానికి తెలుసని తెల్లం వెంకటరావు,సోయం బాబురావు ల వైఖరి పట్ల లంబాడా సమాజం అప్రమంతంగా ఉండాలని రాష్ట్రంలో లంబాడీల పై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయం పై తమవైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 19 ఇందిరాపార్క్ హైదరాబాద్ లో నిర్వహించే లంబాడీల ఆత్మ గౌరవ సభ కు వేలాది మంది లంబాడీ బిడ్డలు పార్టీలకు అతీతంగా విద్యార్థులు,యువకులు,మేధావులు,ఉద్యోగ ాలు పాల్గొనాలని కోరారు.

## మల్కారం పిఎసిఎస్ నూతన అధ్యక్షునిగా ప్రభువు సాగర్



**ప్రజావినికిడి,(శంషాబాద్):సెప్టెంబర్ 16**,శంషాబాద్ మండలం మల్కారం పిఎసిఎస్ నూతన చైర్మన్ గా ప్రభువు సాగర్ బాధ్యతలు స్వీకరిం చారు. తెలంగాణలో పిఎసిఎస్ చైర్మన్ ల పదవీకాలం ముగిసిపోవడంతో ప్రభుత్వం కొత్తగా పిఎసిఎస్ చైర్మన్ లను నియమించింది అందులో భాగంగా శంషాబాద్ మండలం రామంజపూర్ గ్రామానికి గతంలో సర్పంచ్ గా ప్రభు సాగర్ భార్య విధులు నిర్వహించారు.ఈ ప్రాంతానికి చెందిన ప్రభు సాగర్ ను మల్కారం పిఎసిఎస్ చైర్మన్ గా నియమిస్తే రైతులకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో తనను పిఎసిఎస్ చైర్మన్ గా నియమించినందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకు నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులకు ఎంతో సహకారం అందిస్తానని మల్కారం పిఎసిఎస్ ను జిల్లాలోని ఆదర్శ పీఏసీఎస్ గా తీర్చిదిద్దుతానని ప్రభువు సాగర హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా

# ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజావినికిడి,(దిల్ సుఖ్ నగర్):**దిల్ సుఖ్ నగర్ ఫోటో అదేవిధంగా వీడియో గ్రాఫర్ కు అసోసియేషన్ తరపున ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేతుల మీదుగా నార్సింగ్ నందు జరిగే 2025 ఫోటో ఎక్స్పో పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఫోటోలు కేవలం చిత్రాలు కావు,అవి ఒక కాలానికి చెందిన సంఘటనలు,వ్యక్తులు అలాగే భావోద్వేగాలను దాచి ఉంచుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,ప్రెసిడెంట్ ఐతరాజు శ్రీనివాస్,సెక్రటరీ సుంకర అశోక్,కోశాధికారి కొత్త శ్రీనివాసులు,జాయింట్ సెక్రెటరీ అలీ సాయబ్,సోను కుమార్,అంజన్ కుమార్,బద్రీనాథ ్,ప్రదీప్,నబి, శ్రీనివాస్ గౌడ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పైన గెలిచాం.. బిఆర్ఎస్ లోనే ఉంటాం..

**రాజేంద్రనగర్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తాం..**

**రాజకీయం కోసం పార్టీ మారడం న్యాయం కాదు.. - పిఎసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్..**

**ప్రజావినికిడి,(శంషాబాద్):సెప్టెంబర్ 16,**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్ విలేకరుల ముందు సమావేశమయ్యారు ఆయన మాట్లాడుతూ, పిఎస్సిఎస్ చైర్మన్ పదవి కాలం ముగింపు తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల సమయంలో ముందు ఉన్న చైర్మన్ లకే అవకాశం కల్పించింది కానీ కొందరు మాత్రం కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు ఆ పార్టీలో ఉన్న వారికే అవకాశం ఉండాలని పదవిని ఆ పార్టీ వాళ్లకు బదిలీ చేస్తున్నారు శంషాబాద్ మండలంలోని మల్కారం సొసైటీ పిఎసిఎస్ చైర్మన్ గా పనిచేస్తున్న నన్ను కూడా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పదవిని కేటాయించారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రకాష్ కోసం టిఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో కష్టపడి మన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని ముందుండి గెలిపించామని అన్నారు.కానీ ఇప్పుడు మాత్రం నమ్మిన కార్యకర్తలను దూరం చేస్తున్నారు రాజకీయం కోసం పార్టీలు మారుతూ, నియోజకవర్గంలో కార్యకర్తలను లోకల్ లీడర్లను అయోమయంలో పాడేశారు.గతంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు.ఇప్పుడు మాత్రం రాజకీయం కోసం పార్టీ వదులుకొని పార్టీలు మారుతూ ఉన్నారు.రాబోయే రోజులలో స్థానిక ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ గెలవడం ఖాయమని ప్రశ్నించారు.ఇప్పుడు మాత్రం బి ఆర్ ఎస్ పార్టీలోనే కొనసాగిస్తాం జండా నిలబెడతామని ప్రశ్నించారు.స్పీకర్ ముందు టిఆర్ఎస్ పార్టీ అని అంటున్నారు కానీ పార్టీ కండువా కప్పుకోవడం లేదని ప్రశ్నించారు.బై ఎలక్షన్లు వస్తే బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. పదవులను అడ్డం పెట్టుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి వెనుకబాటు చేస్తున్నవని ఆరోపించారు అందరి మానవాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తన ఉందని అన్నారు సర్పంచులను జడ్పిటిసి లను అనేక ఇబ్బందులు చేశావని ప్రజలే దీనికి సమాధానం చెప్తారని ఆరోపించారు రైతులకు రైతుబంధు సమయంలో రావడం లేదని యూరియా సమస్యలు ఎరువుల సమస్యలు రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనమల శ్రీనివాస్, దీపా మల్లేష్,శంకర్ రెడ్డి,నరేందర్ పంతులు,చిన్నగండు రాజేందర్,వెంకట్ రెడ్డి, హనుమంతు, పరంధాములు, వెంకటేష్ ముదిరాజ్, బుర్కుంట మహేష్, మురళి శ్రీశైలం,గుంటి చరణ్,శేఖర్ యాదవ్, మహేష్ యాదవ్, కొమ్ము గోపాల్ మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు ఇతరులు పాల్గొన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదు..

## అది ఒక గొప్ప సేవ.. - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**ప్రజావినికిడి,(శంషాబాద్):సెప్టెంబర్ 16,**ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదనిఅది ఒక గొప్ప సేవ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.%ూ%ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారు పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేస్తారని ప్రశంసించారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని,అది ఒక గొప్ప సేవ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం మండలంలోని ఉపాధ్యాయులకు నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు,శాలువాలు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్,ఎంపీడీవో మున్ని తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం ప్రభుత్వం మరిచిపోయింది :గౌటి రామకృష్ణ..

**అండగా ఉంటామని చెప్పడం తప్ప ఎక్కడ అండగా ఉన్నారో చూపించండి..**

**ఆసుపత్రి పాలైన జర్నలిస్టులకు ఆసుపత్రి బిల్లు మొత్తం చెల్లించారా..**

**ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా జర్నలిస్టులకు అందని మొత్తం సహాయం..**

**జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి ఆదుకొనే దిక్కేలేదు..**

**2సంవత్సరాలు కావస్తున్న అక్రిడేషన్ ఇవ్వలేదు..**

**ఏంప్యానల్ చేయలేదు..**

**అవార్డులు కాదు సమయానికి ఆర్థికంగా ఆదుకోండి చాలు..**

**జర్నలిస్టులపై దాడులు చేసిన పట్టించుకోని పోలీసుల, ప్రజాప్రతినిధులు..**

**జర్నలిస్టుల పై దాడి చేసిన వాళ్ళని రక్షిస్తున్న పోలీసులు, తిరిగి జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెడుతున్నా వైనం..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
జర్నలిస్టుల సమస్యలను తీర్చడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. సమాచార శాఖామంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదన్నారు.చిన్న పత్రికలు ఏంప్యానల్ మెంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం నుంచి వేచి చూస్తున్నాయని మరి వాటిని ఎందుకు ఎంప్యానెల్ చేయలేదని ప్రశ్నించారు.కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానాలనే రేవంత్ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని అందులో ఎలాంటి మార్పు లేదని పేర్కొన్నారు.కేసిఆర్ ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డుల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండు సంవత్సరాలు కూడా సరిపోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసి తిరిగి వాళ్లపైన తప్పుడు కేసులు పెడుతుంటే పోలీసులు దాడి చేసిన వాళ్లకే సహాయం అందిస్తూ రిపోర్టర్లను శత్రువులుగా చూస్తున్నారన్నారు. జీతభత్యాలు దేవుడెరుగు అది వచ్చింది లేదు పోయేది లేదు దానికోసం కాలక్షేపం తప్ప జర్నలిస్టులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడంలో కేసీఆర్ సర్కారును మరిపిస్తున్నారని అదే కాకుండా ప్రభుత్వ అధికారుల అవినీతిని వెలికితీస్తున్న జర్నలిస్టులను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజమసం అన్నారు.అధికారుల అవినీతిని,నిర్లక్ష్యాన్ని, బాధ్యతారాహిత్యాన్ని బయటకి తీయడం వల్లనే ప్రభుత్వ పథకాలు,ప్రభుత్వ విధానాలు ప్రజలలోకి వెళతాయని ఈ చిన్నపాటి విషయాన్ని కూడా ఎమ్మెల్యేల నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు మరిచిపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే అనడం తప్ప వాళ్ల కోసం చేసింది శూన్యమన్నారు. మాటలు ఎన్నైనా చెప్పవచ్చని వాటిని అమలుపరచడం చేసినప్పుడే చెప్పిన మాటలకు సార్థకత ఉంటుందన్నారు.
జీవో ల ప్రకారం ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్లు కార్డులు ఇస్తే అదే అవార్డులు ఇచ్చినంత గొప్ప అని ఇక అవార్డులు ఇచ్చిన జర్నలిస్టులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తిస్థాయిలో బిల్లు చెల్లిస్తే అదే వాళ్లకు పెద్ద అవార్డు అని వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడకుండా ఉంటాయని తెలిపారు. అనారోగ్యాల పాలవుతున్న జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తి మొత్తం చెల్లించి సంక్షేమం కోసం పాటు పడతామని చెబితే బాగుంటుందని ఈ సందర్భంగా సమాచారం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి కి గౌటి రామకృష్ణ సూచించారు. ఇప్పటికైన రేవంత్ సర్కార్ స్పందించి జర్నలిస్టులపై మాటిమాటికి ప్రకటన చేయడం కాకుండా వాటిని అమలు చేయడం చేస్తే బాగుంటుందని కోరారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కృషితో జెఎన్ ఆర్ఎం కాలనీలో సమస్యలకు పరిష్కారం..

**గ్రామ సభలో ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్..**

**-జేఎన్ఆర్ఎం కాలనీలో గ్రామసభ నిర్వహించిన అధికారులు..**





**ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):** జేఎన్ఆర్ఎమ్ కాలనీలో అధికారులు గ్రామసభ నిర్వహించారు నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యే కాలనీలో పర్యటించారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నాయని తెలుసుకున్నారు ప్రజల సమస్యలు విన్న ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు.వెంటనే కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారి సమస్యలను పరిష్కరించాలని అధికారుల్ని ఘాటుగా హెచ్చరించారు.వెంటనే కాలనీలో గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజల సమస్యల్ని అధికారులు తెలుసుకున్నారు ఈ సందర్భంగా కాలనీ ప్రజలు వారి సమస్యలను వివరించారు త్రాగునీరు డ్రైనేజీ అంగన్వాడి కేంద్రం. స్కూల్లో బాత్రూములు లేవని పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని అంగన్వాడి కేంద్రం లేకపోవడంతో చిన్న పిల్లలు పౌష్టిక ఆహారానికి దూరమవుతున్నారని కాలనీలో వైద్య సౌకర్యం కల్పించాలని ప్రధానంగా డ్రైనేజీ మంచినీరు సమస్య ఎక్కువగా ఉందని అధికారులకు స్థానిక మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ కు వివరించారు.మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీ సమస్యలను ఎమ్మెల్యే పరిష్కరిస్తారని అందుకే ఈరోజు మన కాలనీలో గ్రామసభ అధికారులు పెట్టడం జరిగిందని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు ప్రభుత్వ అధికారులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలి..

**- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..**



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ లో సిద్దార్థ స్కూల్ నుంచి డి పి ఎస్ స్కూల్ వరకు నిర్మాణం జరుగుతున్న సి సి రోడ్డు పనులను మంగళవారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత లెవెల్స్ సరి చూసుకుంటూ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ సంబంధిత అధికారులతో తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రావు,శంకరన్న డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ కాంతారావు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులను తిడితే జైలు శిక్ష

**అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**భారతదేశంలోని వర్కింగ్ జర్నలిస్టులనుగానీ, పాత్రికేయులను బెదిరించినా, తిట్టినా లేదా కొట్టినా 50వేల రూపాయల జరిమానా మరియు ఐదేండ్లు కఠిన కారాగార శిక్షకు అర్హులవుతారని సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఓ కేసు విచారణ సందర్భంగా ఈ విషయం స్పష్టం చేసింది. ఈ సంచలన తీర్పుతో పలువురు జర్నలిస్టులు తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికాకుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని జర్నలిస్టు సంఘాల నేతలు సీనియర్ జర్నలిస్టులు పేర్కొన్నారు. వృత్తిపరంగా స్వేచ్ఛ, మరియు రక్షణ ఉన్నప్పుడే తమ విధులను సక్రమంగా నిర్వర్తించగలరని, సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టులు తమ విధి నిర్వహణ భయభ్రాంతులకు గురి కాకుండా అంకితభావంతో ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తారని జర్నలిస్టు సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.




ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

## భారీగా ఆస్తులను గుర్తించిన అధికారులు




హైదరాబాద్, **సెప్టెంబర్ 16 ప్రజావినికిడి,** విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. మణికొండలోని నివాసంతోపాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధుల ఇండ్లలోనూ సోదాలు చేస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాలు కొనసాగాయి. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో తనిఖీల్లో భాగంగా భారీ ఆస్తులు బయటపడుతున్నాయి. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం గుర్తించినట్లుగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమిని అంబేద్కర్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. అక్కడే మరో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం కూడా ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిశాక మరిన్ని వివరాలు వెల్లడిస్తాం ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

-------

# మైదం మహేశ్ కుటుబానికి కెటిఆర్ అండ

ములుగు, **సెప్టెంబర్ 16 ,ప్రజావినికిడి,** ములుగు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న మైదం మహేష్ ఐదు నెలలుగా వేతనం అందలేదని మనస్థాపంతో ఈ నెల మూడవ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు .కేటీఆర్ సమకూర్చిన ఐదు లక్షల రూపాయల విలువైన బాండ్లను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మహేష్ భార్య, పిల్లలకు మాధవరావు పల్లెలోని వారి స్వగృహంలో అందజేశారు.

--------

# నల్లగొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

## బాలికపై అత్యాచారం కేసులో కామంధుడికి 24 ఏళ్ల జైలు



నల్లగొండ **సెప్టెంబర్ 16ప్రజావినికిడి,:** మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు. విచక్షణ మరచి దారుణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. 2023 సంవత్సరం మార్చి నెలలో అన్నెపర్తి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య అనే 60 ఏళ్ల వ్యక్తి, 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. అయితే తాజాగా విచారణ ముగియడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఊషయ్యకు 24 ఏళ్ల కారాగార శిక్ష, రూ. 40 వేల జరిమానా విధిస్తూ.. కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.పోక్సో కోర్టు తీర్పుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

---------------

# నేడు ప్రజాపాలన దినోత్సవం

## పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సిఎం




హైదరాబాద్,/**ప్రజావినికిడి,** తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జీ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహా తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

# కమీషనర్ క్షితిజ ను కలిసిన తెలంగాణ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు..

## జూనియర్ అసిస్టెంట్ కం టైపిస్ట్ జారీ (జాక్ట్) లను జూనియర్ అసిస్టెంట్ గా లుగా మార్చాలి..

## అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ.. నేతృత్వంలో అసోసియేషన్ నాయకుల విజ్ఞప్తి...

## సానుకూలంగా స్పందించిన కమిషనర్..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ ఎన్.క్షితిజ ను తెలంగాణ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ నేతృత్వంలో నూతన కార్యవర్గ సభ్యులు అలాగే నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. తెలంగాణ రాష్టం ఏర్పడిన తర్వాత జాక్ట్ లను జూనియర్ అసిస్టెంట్ లుగా మార్చడం కోసం అప్పటి ప్రభుత్వం జీవో నంబర్ 130 / 2016 ప్రకారం కొత్త జిల్లాలకు సాంక్షన్ పోస్టులు ఇచ్చిన విషయం తెలిసిందే.అన్ని జోన్లలోనీ జిల్లాలలో జాక్ట్ పోస్టులు తీసేసి స్థానంలో 130 / 2016 జీవోను విడుదల చేసి జాక్ట్ ప్రకారం జూనియర్ అసిస్టెంట్ లు గా కన్వర్ట్ చేశారు. అయినప్పటికీ కొన్ని



జిల్లాలలో ఇప్పటికీ రద్దయిన జాక్ట్ పోస్టులను యధావిధిగా కొనసాగించడం శోచనీయమని అసోసియేషన్ సభ్యులు కమిషనర్ కు వివరించారు.తద్వారా జూనియర్ అసిస్టెంట్ కమిషనర్ సర్వీస్ రెగ్యులరైజేషన్ కాక మానసిక క్షోభకు దిగుతున్నారని కమిషనర్ కు వివరించారు.ఐఎఫ్ ఎస్ సి లో జూనియర్ అసిస్టెంట్ లుగా కన్వర్టర్ కాలేదని దీంతో జాక్ట్ లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారనీ కమిషనర్ కు వివరించారు. ఇదిలాఉండగా ఐఎఫ్ ఎంఎస్ లో జాక్ట్ ల బదులు జూనియర్ అసిస్టెంట్ గా కన్వర్షన్ కావాలి అని కమిషనర్ కు విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ ప్రక్రియ చేబడితే జూనియర్ అసిస్టెంట్ కం టైపిస్ట్ పోస్టులు వాటంతాటవే రద్దవుతాయనీ ఆయన సూచించారు.ఐ ఎఫ్ ఎం ఎస్ ఎస్ లో జాక్ట్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్ లుగా మార్చడానికి ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే తొలగించే ప్రక్రియ ను చేపడతామని మేడం తెలిపారు. మారుమూల జిల్లా ప్రాంతాలైన పెద్దపల్లి లాంటి తాలూకా కేంద్రాల్లో అయిన మారుమూల కేంద్రాల్లో కూడా అసలు తెలుగు టైప్ ఇన్స్టిట్యూట్ లు లేనే లేదని అసోసియేషన్ సభ్యులు మేడం దృష్టికి తీసుకువచ్చారు. అందుబాటులో లేవని, మేడం ఇచ్చిన హామీ తో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ హర్షం వెలిబుచ్చారు. కమిషనర్ ను కలిసిన వారిలో అసోసియేషన్ సలహాదారు జంపాల సజన్ కుమార్, ఉపాధ్యక్షుడు జైపాల్, ప్రధాన కార్యదర్శి యు.అరవింద్ కుమార్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

## పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజు

హైదరాబాద్ **ప్రజావినికిడి,** తెలంగాణలో బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిలిమ్స్‌కు పంపించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుసూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను పంపించాలని దిల్ రాజు సూచించారు. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భవిష్యత్తులోనూ అనేక రకాలుగా ప్రోత్సహం ఇస్తామని చెప్పుకొచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను దిల్‌రాజు మంగళవారం విడుదల చేశారు. పోటీ-లో ఎంపికై-న షార్ట్ ఫిలిమ్స్‌కు ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష చొప్పున అందిస్తారని వివరించారు. మరో ఐదుగురికి రూ. 20 వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారని ప్రకటించారు. వీటితో పాటు- బహుమతి గ్రహీతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ప్రదానం చేస్తారని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు.




# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

## గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు - వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు

## మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన

హైదరాబాద్/ **సెప్టెంబర్ 16 ,ప్రజావినికిడి,** పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు.

ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు.అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని,. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి, ఓ పూట




తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను కష్టపడి చదివించాం. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు. అంతటి స్థోమతే ఉంటే ఈ ఉద్యోగాల కోసం వెంపర్లాడమని అన్నారు. పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అవమానాలకు గురవుతున్నారని,పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం అన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియ పరచాలని కోరారు. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్-1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. భర్త చనిపోతే ఓ పాఠశాలలో రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30వేలు ఎప్పుడూ కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు- నిరూపిస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా వద్దని 366వ ర్యాంకర్ తల్లి కన్నీటి పర్యంతమవుతూ చెప్పింది. ఎంతో కృషి పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే.. కొంతమంది స్వార్థపరులు గ్రూప్-1ను రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉన్నాం.. ఇప్పుడు చాలా బాధగా ఉంది. రూ.3కోట్లు- కాదు.. రూ.30లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ కూడా చూడలేదు. రాత్రీపగలు తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించాం. ఆధారాలతో ఆరోపణలు చేయండని 67వ ర్యాంకర్ తల్లి లలిత ఆవేదన చెందారు. రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దని, 46వ ర్యాంకర్ తండ్రి ఆవేదన చెదారు. ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరో ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో ఎస్సై ఉద్యోగం వస్తే గ్రూప్-1 కోసం చదివాడు. ఇప్పుడు ఇలా నిరాధార ఆరోపణలు చేయడమేంటని 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి వాపోయాడు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో తీరుగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం...

**ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్ మెట్రో రైల్‌కు కొత్త ఎండీ నియామకం**

**మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు**

**రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న ఎన్వీఎస్ రెడ్డి**

హైదరాబాద్,**ప్రజావినికిడి,**
తెలంగాణ ప్రభుత్వం పరిపాలనలో కీలక మార్పులు చేపట్టింది. నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) పదవిలో మార్పులు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ప్రకటన విడుదల చేసింది.
ఇంతకాలం మెట్రో రైల్ ఎండీగా బాధ్యతలు నిర్వర్తించిన రిటైర్డ్ అధికారి ఎన్వీఎస్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త బాధ్యతలు అప్పగించింది. ఆయనను ప్రభుత్వానికి పట్టణ రవాణా సలహాదారు (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ అడ్వైజర్)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన రెండేళ్ల పాటు కొనసాగుతారు. మెట్రో రైల్ ప్రాజెక్టులో ఆయనకున్న అనుభవాన్ని ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందించేందుకు వినియోగించుకోనున్నారు.
మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం. రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.

# ఆసియా కప్ మ్యాచ్‌లో భారత్ గెలవడం పక్కా

**• షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు**



దేశ మంతట కూడా భారత్, పాక్ ల మధ్య మ్యాచ్ కోసం నరాలు తెగె ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా ఆపరేషన్ సిందూర్ తర్వాత చిరకాల ప్రత్యర్థితో జరుగుతున్న మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ కు మరింత హైవోల్టెజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలొ ఇప్పటికే భారత్ లో దీనిపై పెద్ద రాజకీయా దుమారం చెలరేగుతుంది. పహల్గంలో మనదేశపౌరుల్ని మతం అడిగి మరీ చంపిన దాయాదికి పాక్ కు చెందిన వారితో మ్యాచ్ అవసరమా అంటూ కూడా అపోసిషన్ పార్టీలు మండిపడుతున్నాయి.ఆపరేషన్ సిందూర్ బాధితులు సైతం ఈ మ్యాచ్ పై తమ వ్యతిరేకతను చాటు తున్నారు. మరోవైపు దీనిపై భారత్ ఆడకుంటే.. పాయింట్స్ పాక్ కు వెళ్లిపోతాయని క్రీడల మంత్రి క్లారిటీ సైతం ఇచ్చారు. మరోవైపు పాక్ మాజీ బౌలర్ షోయబ్ అక్తర్ ఆసియాకప్ పై తన స్టైల్ లొ కామెంట్లు చేస్తున్నాడు. ఇప్పటికే ఈమ్యాచ్ కోసం టికెట్లు అమ్ముడు పోలేదంటూ కూడా వస్తున్న ప్రచారంను కొట్టిపారేశారు. తాజాగా.. మరోసారి ఈ మ్యాచ్ లో భారత్ గెలవడం పక్కా అంటూ జోస్యం చెప్పారు. ఈ మ్యాచ్‌లో ఒక షోలో జరిగిన చర్చలో అక్తర్ పాల్గొన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుపై ఒకవైపు ప్రశంసలు కురిపిస్తూనే పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చాడు. భారత జట్టును పాకిస్తాన్‌ను అధిగమిస్తుందనే విషయం చాలా స్పష్టంగా కన్పిస్తుందన్నాడు. పాక్ ను ఘోరంగా ఓడించాలని చూస్తారు.. ఇది చాలా సులభమేనని వ్యాఖ్యానించాడు. టీమిండియా ఫైనల్‌లో పాక్‌తో కాకుండా ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడాలని చూస్తుందని అన్నాడు. విరాట్ కోహ్లిలేకపోవడం ఒక రకంగా పాక్ కు కలిసి వస్తుందని మిస్బా మరో వ్యాఖ్యత మాట్లాడగా.. దీన్ని అక్తర్ ఖండించాడు. భారత్ కనుక మొదట్లో వికెట్లు కొల్పోతే.. పాక్ కు విజయ అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లే అని అక్తర్ అన్నాడు. అంతే కాకుండా.. భారత మిడిలార్డర్ ఎంతో బలంగా ఉందో చెప్పాడు.




# నిన్ను నగ్నంగా చూడాలని ఎవరూ అనుకోరు

**• ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జేసన్ గిల్లెస్పి**

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హెడెన్ ఇటీవల ఇచ్చిన స్టేట్‌మెంట్ క్రీడావర్గాల్లో హాట్ టాపిక్ అయ్యింది. 2025 యాషెస్ సిరీస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీ బాదకపోతే మెల్‌బోర్న్ మైదానంలో నగ్నంగా నడుస్తానంటూ హాట్ కామెంట్స్ చేశాడు. హెడెన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. అయితే దీనిపై తన మాజీ సహచర ఆటగాడు జేసన్ గిల్లెస్పి స్పందించాడు. తాజాగా ఓ స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న గిల్లెస్పి, హెడెన్ బోల్డ్ స్టేట్‌మెంట్‌ను ప్రస్తావించాడు. దీనిపై ఆతడు ఫన్నీగా రియాక్ట్ అయ్యాడు. హెడెన్ మైదానంలో నగ్నంగా నడవాలని ఎవరూ కోరుకోవడం లేదని అన్నాడు. అలాగే గతంలో హెడెన్ తనతో చేసిన ఛాలెంజ్‌ను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌లో బంగ్లా జట్టుపై టెస్టు మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసినప్పుడు కూడా హెడెన్ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడని గుర్తుచేశాడు. "గతంలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంలో డబుల్ సెంచరీ బాదినప్పుడు కూడా హెడెన్ నాతో ఇలాగే ఛాలెంజ్ చేశాడు. నేను 70 – 80 స్కోర్ వద్ద ఉన్నప్పుడు, 'నువ్వు సెంచరీ లేదా డబుల్ సెంచరీ బాదితే నేను నగ్నంగా తిరుగుతా' అని అన్నాడు. దీనికి నేను 'ఓకే, కానీ మనం ఇప్పుడు ముస్లిం దేశంలో ఉన్నామని నువ్వు గుర్తుంచుకో. అలాంటివి ఇక్కడ వర్కౌట్ అవ్వవు' అని అతడికి చెప్పాను. . ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క శతకం లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఈ ఛాలెంజ్ విసిరాడు.

# స్పీడ్ స్కేటింగ్‌లో ఆనంద్ స్వర్ణ చరిత్ర

న్యూఢిల్లీ: భారత స్కేటర్ ఆనంద్ కుమార్ వేల్‌కుమార్ చరిత్ర సృష్టించాడు. చైనాలో జరుగుతున్న స్పీడ్ స్కేటింగ్ వరల్డ్ చాంపియన్‌షిప్సలో దేశానికి తొలి స్వర్ణం అందించాడు. తమిళనాడుకు చెందిన 22 ఏళ్ల ఆనంద్ సీనియర్ పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్‌లో ఒక నిమిషం 24.924 సెకన్ల టైమింగ్‌తో టాప్‌లో నిలిచాడు. ఆనంద్.. రెండ్రోజుల క్రితం ఇదే టోర్నీ 500 మీటర్ల స్ప్రింట్‌లో కాంస్య పతకం సాధించాడు. దేశానికి మొదటి బంగారు పతకం అందించిన ఆనంద్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. నీ విజయం ఎంతో మంది యువకులకు స్ఫూర్తిదాయకమన్నారు.



# టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్

టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్ పై ఉత్కంఠ వీడింది. భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ బీసీసీఐ తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 2027 వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన ప్లాట్‌ఫామ్‌లపై ఆంక్షల కారణంగా, డ్రీమ్11తో కాంట్రాక్టును బీసీసీఐ మధ్యలోనే రద్దు చేసుకుంది. అనంతరం భారత్ ఎలాంటి స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ ఆడేందుకు వెళ్లడం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ డీల్ కుదుర్చుకుంది. కొత్త ఒప్పందం ప్రకారం అపోలో టైర్స్ ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐ క్రికెట్ బోర్డుకు 4.5 కోట్లు చెల్లిస్తుంది, ఇది డ్రీమ్11 గతంలో అందించిన 4 కోట్లను మించిపోయింది. గత డీల్ కంటే ఇప్పుడు ఒక్క మ్యాచ్ ద్వారా రూ.50 లక్షలు అధికంగా బీసీసీకి లాభం చేకూరనుంది. భారత్ బిజీగా అంతర్జాతీయ షెడ్యూల్‌ను కలిగి ఉండటంతో, ఈ ఒప్పందం టైర్ల దిగ్గజానికి భారీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం భారత క్రికెట్‌లో అత్యంత విలువైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాలలో ఒకటిగా పరిగణిస్తారు. సెప్టెంబర్ 16న స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ నిర్వహించారు. ఇక్కడ అపోలో టైర్స్ ఈ ఒప్పందాన్ని పొందడానికి ఇతర పోటీదారులను అధిగమించింది. ఇతర బలమైన పోటీదారులలో కాన్వా, జెకె టైర్ ఉన్నాయి. అయితే బిర్లా ఆప్టస్ పెయింట్స్ ప్రారంభంలో ఆసక్తి చూపించినా, చివరకు అధికారిక బిడ్‌ను దాఖలు చేయలేకపోయింది.డ్రీమ్11 వివాదం తర్వాత, బీసీసీఐ ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరించింది. బెట్టింగ్, జూదం, క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకులకు సంబంధించిన కంపెనీలు పాల్గొనడాన్ని బీసీసీఐ నిషేధించింది. అదనంగా, ఇప్పటికే స్పోర్ట్‌వేర్, బ్యాంకింగ్, నాన్-ఆల్కహాలిక్ పానీయాలు, బీమా, అభిమానులు, వినియోగదారుల మన్నికైన వస్తువుల వంటి విభాగాలలో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థలను ఈ ప్రక్రియ నుండి మినహాయించారు.స్పాన్సర్‌షిప్ బిడ్ల కోసం బీసీసీఐ 2 స్పష్టమైన విభాగాలలో ఆంక్షలు విధించింది. ఒకటి నిషేధిత బ్రాండ్ కేటగిరీలు, బ్లాక్ చేసిన బ్రాండ్ కేటగిరీలు.నిషేధిత కేటగిరీలలో ఏ పరిస్థితుల్లోనూ పాల్గొనకూడని కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఇవి ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు, బెట్టింగ్, జూదం సర్వీసెస్, క్రిప్టోకరెన్సీ వెంచర్లు, ఆన్‌లైన్ మనీ గేమింగ్ లేదా ఆన్‌లైన్ గేమింగ్ చట్టం 2025 కింద నిషేధిత కార్యకలాపాలు, పొగాకు ఉత్పత్తులు, ప్రజల నైతికతకు అభ్యంతరకరమైన బ్రాండ్‌లు (అంటే వయోజన కంటెంట్) ఉన్నాయి.. బ్లాక్ చేసిన కేటగిరీలలో భారత క్రికెట్ జట్టు ఇప్పటికే భాగస్వామ్యం కలిగి ఉన్న రంగాలు ఉన్నాయి. అంటే ప్రస్తుత స్పాన్సర్ కాకపోతే ఈ పరిశ్రమల నుండి కొత్త బిడ్డర్‌లను అంగీకరించడం లేదు. ఇందులో అథ్లెజర్, స్పోర్ట్‌వేర్ (అడిడాస్), బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, నాన్-ఆల్కహాలిక్ కోల్డ్ బెవరేజెస్ , ఫ్యాన్లు, మిక్సర్‌ల వంటి గృహోపకరణాలు (ఆటమ్‌బర్గ్ టెక్నాలజీస్), బీమా వంటివి ఉన్నాయి.




# హాంకాంగ్‌ను చిత్తు చేసిన లంక

ఆసియాకప్ లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక జోరు కొనసాగిస్తోంది. వరుసగా రెండో విజయాన్ని సాధించి, టోర్నీలో సూపర్-4కి మరింత చేరువైంది. సోమవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై 4 వికెట్లతో కాస్త చెమటోడ్చి విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 149 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖత్ ఖాన్ సూపర్బ్ ఫిఫ్టీ (38 బంతుల్లో 52 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దుష్మంత చమీరకు రెండు వికెట్లు దక్కాయి. ఛేజింగ్ ను లంక.. 18.5 ఓవర్లలో 6 వికెట్లకు 153 పరుగులు చేసి, పూర్తి చేసింది. ఓపెనర్ పతుమ్ నిసాంక అద్భుత అర్ధ సెంచరీ (44 బంతుల్లో 68, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తాచాటి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో యాసిమ్ ముర్తుజా కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫలితంతో మూడు మ్యాచ్ ల్లోనూ ఓడిన హాంకాంగ్ టోర్నీ నుంచి ఔట్ అయింది. గ్రూప్-బిలో సూపర్-4కి చేరేందుకు లంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ లకు చాన్స్ ఉంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ మంచి బ్యాటింగ్ పనితీరును ప్రదర్శించింది. ముఖ్యంగా ఓపెనర్లు జీషాన్ అలీ (23), అన్షీ రాత్ (48) చక్కని పునాది వేశారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 41 పరుగులు జోడించారు. ఆ తర్వాత నిజఖత్ అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. లంక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, 36 బంతుల్లోనే ఫిఫ్టీ బాదాడు. అన్షీ కూడా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు వేగంగానే కదిలింది. అయితే కీలక దశలో లంక బౌలర్లు వికెట్లు తీయడంతో హాంకాంగ్ భారీ స్కోరు చేయలేక పోయింది. పసికూన హాంకాంగ్ పై ఓ మాదిరి ఛేజ్ చేయడానికి లంక తడబడింది. ఆరు వికెట్లను కోల్పోయి, టార్గెట్ ను ఛేదించింది. ఆరంభంలోనే కుశాల్ మెండిస్ (11), కమిల్ మిషారా (19) ఔటైనా, కుశాల్ పెరీరా (20)తో చక్కని భాగస్వామ్యం నెలకొల్పాడు. గ్రౌండ్ కు నలువైపులా బౌండరీలు బాదుతూ, వేగంగా పరుగులు సాధించాడు. ఈక్రమంలో 35 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుని, ఔటయ్యాడు. ఈ దశలో వెంటవెంటనే వికెట్లు కోల్పోయినా, దసున్ షణక (6 నాటౌట్), వనిందు హసరంగా (20 నాటౌట్) కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. వీరిద్దరూ వేగంగా ఆడి ఏడో వికెట్ కు కీలకమైన 26 పరుగులు జోడించి, జట్టును ఒడ్డున పడేశారు. నిసాంకకు ప్లేయర్ ఆఫ్ దమ్యాచ్ అవార్డు దక్కింది. మంగళవారం ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఆఫ్ఘాన్ గెలిచినట్లయితే లంకతోపాటు ఆఫ్ఘాన్ జట్టు కూడా సూపర్-4కి చేరుకుంటుంది. ఒకవేళ బంగ్లా గెలిస్తే, లంక-ఆఫ్ఘనిస్థాన్ మ్యాచ్ ఫలితం తేలే వరకు ఆగాల్సి ఉంటుంది.



# ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా ఎదగనున్న స్మృతి మంధానా



ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నమెంట్‌కు ముందు భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధానా సంచలనం సృష్టించింది. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచింది. ఈ ర్యాంక్‌లో ఆమె ఇంగ్లాండ్ స్టార్ ప్లేయర్ నాట్ సీవర్‌ను వెనక్కి నెట్టింది. ఇప్పుడు నాట్ సీవర్ రెండో స్థానానికి పడిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ ర్యాంకింగ్స్‌లో మంధానా తప్ప మరే భారతీయ బ్యాట్స్‌మెన్ టాప్ 10లో లేదు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి మంధానా అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఆమె 58 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్ కారణంగా ఆమెకు 7 రేటింగ్ పాయింట్లు లభించాయి. దీంతో ఆమె నాట్ సీవర్‌ను అధిగమించి 4 పాయింట్ల ఆధిక్యంతో అగ్రస్థానంలో నిలిచింది.స్మృతి మంధానా ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో 2019లో కూడా ఆమె ఈ ఘనత సాధించింది. ఇప్పుడు మహిళల వన్డే వరల్డ్ కప్‌కు ముందు ఆమె ఈ ర్యాంక్ సాధించడం ఆమె ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. స్మృతి మంధానా ఆత్మవిశ్వాసంతో ఆడితే, అది మొత్తం జట్టుకు గొప్ప ప్రోత్సాహం ఇస్తుంది.ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధానా మాత్రమే టాప్ 10లో ఉన్నప్పటికీ, ఇతర భారతీయ ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌లో కూడా మార్పులు వచ్చాయి. స్మృతి మంధానాతో కలిసి ఓపెనింగ్ చేసే ప్రతీకా రావల్ ర్యాంకింగ్‌లో 4 స్థానాలు ఎగబాకింది. హర్లీన్ డియోల్ ర్యాంకింగ్‌లో 5 స్థానాలు ఎగబాకి ప్రతీకా రావల్ కంటే ఒక స్థానం వెనుక, 43వ స్థానంలో ఉంది. ఐసీసీ మహిళల వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మాత్రమే టాప్ 10లో ఉంది. ఆమె 3 స్థానాలు దిగజారినప్పటికీ, 7వ స్థానంలో కొనసాగుతోంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ తన నాలుగో స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ ర్యాంకింగ్స్ మహిళల వరల్డ్ కప్‌కు ముందు భారత జట్టుకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి. ముఖ్యంగా స్మృతి మంధానా నెంబర్ 1 స్థానంలో ఉండటం జట్టుకు చాలా బలం.

# పాకిస్థాన్‌కు ఉన్న పరువు కూడా పోయింది



పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌పై భారత క్రికెట్ దిగ్గజం సౌరవ్ గంగూలీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ తన గౌరవాన్ని కోల్పోయిందని తెలిపాడు. ఆ జట్టులో నాణ్యత లోపించిందని, భారత్‌కు కనీసం పోటీ కూడా ఇవ్వలేదని అభిప్రాయపడ్డాడు. ఆసియాకప్ 2025 టోర్నీలో పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసింది. గత ఆదివారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 7 వికెట్లతో భారత్ ఓడించింది. ఈ మ్యాచ్‌పై తాజాగా ఓ వార్తా సంస్థతో మాట్లాడిన గంగూలీ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్, పాక్ మ్యాచ్‌ను 15 ఓవర్లు మాత్రమే చూశానని, ఆ తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ వీక్షించానని చెప్పాడు. 'పాకిస్థాన్ జట్టు ఏ దశలోనూ కనీస పోటీ ఇవ్వలేదు. అసలు ఆ జట్టులో నాణ్యమైన ఆటగాళ్లే లేరు. టీమిండియా మాత్రం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజాలు లేకుండానే టోర్నీలో రాణిస్తోంది. ఆసియా కప్ 2025లో టీమిండియా.. పాకిస్థాన్‌తో పాటు మిగతా అన్ని జట్ల కంటే కూడా భారత్ ఎంతో ముందంజలో ఉంది. భారత్ ఎప్పుడూ అత్యుత్తమ జట్టే. ఈ మ్యాచ్ ఫలితం చూసి నేనేం ఆశ్చర్యపోలేదు. వాస్తవానికి ఈ మ్యాచ్‌ను నేను తొలి 15 ఓవర్లు మాత్రమే చేశాను. ఆ తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ చూశాను. భారత్, పాక్ మ్యాచ్‌లు అంటే గతంలో మాది ఉత్కంఠగా సాగడం లేదు. భారత్‌కు పాకిస్థాన్ కనీస పోటీ ఇవ్వడం లేదు. మ్యాచ్‌లన్నీ ఏకపక్షంగా సాగుతున్నాయి. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ల కంటే, భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, శ్రీలంక మ్యాచ్‌లు ఆసక్తిగా ఉంటున్నాయి. చివరకు భారత్, అఫ్గానిస్థాన్ మ్యాచ్‌లు కూడా ఉత్కంఠగా సాగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్-పాక్ మ్యాచ్‌కు ఇంత హైప్ అవసరం లేదు. ఇప్పుడంతా ఏకపక్షమే.'అని గంగూలీ అభిప్రాయపడ్డాడు.

# ‘కిష్కింధపురి’పై మెగాస్టార్ ప్రశంసలు..





యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన చిత్రం ‘కిష్కింధపురి’. ఇటీవల థియేటర్లలో విడుదలై పాజిటివ్ టాక్‌తో ప్రదర్శితమవుతున్న ఈ సినిమాకు మెగాస్టార్ చిరంజీవి నుంచి అద్భుతమైన ప్రశంసలు అందాయి. ఈ చిత్రంపై తన అభిప్రాయాలను పంచుకుంటూ ఆయన విడుదల చేసిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, “‘కిష్కింధపురి’ సినిమా నాకు నిజంగా బాగా నచ్చింది. ఇది కేవలం సాధారణ హారర్ థ్రిల్లర్ మాత్రమే కాదు. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి ఎంచుకున్న సైకలాజికల్ యాంగిల్ చాలా కొత్తగా, ఆసక్తికరంగా అనిపించింది” అని కొనియాడారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటన ఎంతో బాగుందని, అనుపమ పరమేశ్వరన్ కూడా తన పాత్రకు పూర్తి న్యాయం చేసిందని మెచ్చుకున్నారు. సినిమా సాంకేతిక అంశాల గురించి కూడా చిరంజీవి ప్రత్యేకంగా ప్రస్తావించారు. “చైతన్ భరద్వాజ్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు మంచి ఎనర్జీ ఇచ్చాయి. టెక్నికల్ వర్క్ సినిమా స్థాయిని మరింత పెంచింది. నా తదుపరి చిత్రం ‘శివ శంకర వరప్రసాద్ గారు’కు నిర్మాతలుగా ఉన్న సాహు గారపాటి ఈ సినిమాకు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉంది” అని తెలిపారు. ఇలాంటి ఒక కొత్త ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని, థియేటర్లలో చూసి ఈ చిత్రాన్ని ప్రోత్సహించాలని ఆయన ప్రేక్షకులను కోరారు. ప్రస్తుతం మంచి స్పందనతో నడుస్తున్న ‘కిష్కింధపురి’ చిత్రానికి మెగాస్టార్ ప్రశంసలు తోడవడంతో రాబోయే రోజుల్లో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# బ్లాక్ బస్టర్ తరువాత కనిపించని బ్యూటీ!



హీరోయిన్ అంటే గ్లామరస్ గానే ఉండాలి .. పాటలకి ముందే రావాలి .. పాటల్లో మాత్రమే కనిపించాలి అనే రోజులు పోయాయి. ఇప్పుడు చాలామంది హీరోయిన్స్ నటన ప్రధానమైన పాత్రలను మాత్రమే ఒప్పుకుంటూ వెళుతున్నారు. అలాంటి హీరోయిన్స్ లో సాయిపల్లవి .. నిత్యామీనన్ .. ఆ తరువాత స్థానంలో ఐశ్వర్య రాజేశ్ కనిపిస్తుంది. కోలీవుడ్ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ, తెలుగు తెరపై చోటు సంపాదించుకున్న కథానాయిక ఆమె.

ఐశ్వర్య రాజేశ్ గతంలో కొన్ని తెలుగు సినిమాలు చేసింది. అయితే తెలుగులో ఆమె నేరుగా చేసిన సినిమాలకంటే కూడా, తమిళం నుంచి ఓటీటీకి వచ్చిన అనువాదాలు ఇక్కడి ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. ఆ జాబితాలో డ్రైవర్ జమున .. గ్రేట్ ఇండియన్ కిచెన్ .. సొపన సుందరి .. ఫర్హానా వంటి సినిమాలు కనిపిస్తాయి. ఈ సినిమాలలోని ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె అభిమానులుగా మారిపోయారు. అలాంటి ఐశ్వర్య రాజేశ్ కి ఈ ఏడాది ఆరంభంలోనే ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో బ్లాక్ బస్టర్ పడింది. ఈ సినిమాలో ఆమె పాత్రకి కూడా మంచి పేరు వచ్చింది. ఈ సినిమా తరువాత ఐశ్వర్య రాజేశ్ ఇక్కడ వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లడం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ అలాంటి వాతావరణమేమీ కనిపించడం లేదు. కన్నడ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుండటం .. తమిళంలో బిజీగా ఉండటమే అందుకు కారణమా? లేదంటే సరైన కథలు రాకపోవడమా? అనేదే ఆమె అభిమానులకు అర్థం కావడం లేదు.

# సైలెంట్ గా పని కానిచ్చేస్తున్న తారక్



ఎన్నో ఆశలు పెట్టుకుని బాలీవుడ్ ఎంట్రీ ఇస్తూ ఎన్టీఆర్ చేసిన వార్2 సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అవడంతో తారక్ కొంత కాలం పాటూ అన్నింటి నుంచి గ్యాప్ తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ అన్నింటినీ అధిగమించి, తన నెక్ట్స్ మూవీ షూటింగ్ లో జాయిన్ అయ్యారు తారక్. ఎన్టీఆర్ తన తర్వాతి సినిమా డ్రాగన్ ను కెజిఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న విషయం తెలిసిందే. జనవరి వరకు నో అప్డేట్స్ ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుండగా, లాస్ట్ వీక్ ఈ సినిమా షూటింగ్ ను చిత్ర యూనిట్ ఎలాంటి అనౌన్స్‌మెంట్ లేకుండానే తిరిగి మొదలుపెట్టినట్టు సమాచారం. అంతేకాదు, డ్రాగన్ కు సంబంధించి ఎలాంటి అప్డేట్స్ ను చిత్ర యూనిట్ వచ్చే ఏడాది జనవరి వరకు రిలీజ్ చేయడానికి రెడీగా లేదని సన్నిహిత వర్గాల నుంచి తెలుస్తోంది. భారీ నష్టాల్ని మిగిల్చిన వార్2 అటు ప్రశాంత్ నీల్, ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ కూడా డ్రాగన్ ను భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించడంపైనే తమ దృష్టి పెట్టారని తెలుస్తోంది. ఈ సారి ఆడియన్స్ ను కచ్చితంగా మెప్పించేలా ఎన్టీఆర్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారట. వార్2 సినిమా ఎన్టీఆర్ కెరీర్ కు భారీ నష్టాన్ని కలిగించడంతో పాటూ డిస్ట్రిబ్యూటర్లకు బాగా నష్టాలను మిగిల్చింది. డ్రాగన్ లో రిషబ్ శెట్టి గెస్ట్ రోల్ అందుకే ఈ సినిమా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందు నుంచే తారక్ జాగ్రత్తపడుతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మరికొన్ని సర్‌ప్రైజులు కూడా ఉంటాయని అంటున్నారు. డ్రాగన్ సినిమాలో కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి గెస్టు రోల్ లో కనిపించనున్నారని సమాచారం. ఈ విషయంపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేనప్పటికీ ఎన్టీఆర్ తో తనకున్న బాండింగ్ వల్ల రిషబ్ ఈ క్యారెక్టర్ ను చేయడానికి ఒప్పుకున్నారని తెలుస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది.

## రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో..

# ‘మారెమ్మ’ గ్లింప్స్‌తో మాస్ ఎంట్రీ



టాలీవుడ్ ఇండస్ట్రీకి మరో స్టార్ వారసుడు పరిచయం కాబోతున్నాడు. మాస్ మహారాజా రవితేజ సోదరుడు, నటుడు రఘు తనయుడు మాధవ్ భూపతి రాజు ‘మారెమ్మ’ అనే చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. సోమవారం మాధవ్ పుట్టినరోజు సందర్భంగా, చిత్ర బృందం ఈ సినిమాకు సంబంధించిన ఓ ప్రత్యేక గ్లింప్స్ వీడియోను విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.

విడుదలైన ఈ గ్లింప్స్‌లో మాధవ్ పూర్తి మాస్ అవతారంలో కనిపించి ఆకట్టుకున్నాడు. గుబురు గడ్డం, రగ్గడ్ లుక్‌తో లుంగీ కట్టుకొని నడుస్తున్న తీరు, అతని బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే.. తొలి సినిమాతోనే బలమైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యాడని స్పష్టమవుతోంది. ఈ వీడియోతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. ముఖ్యంగా మాధవ్ స్క్రీన్ ప్రెజెన్స్, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మాచర్ల నాగరాజు దర్శకత్వం వహిస్తున్న ‘మారెమ్మ’ చిత్రాన్ని మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్నారు. ఇది పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎమోషనల్ డ్రామా అని చిత్ర యూనిట్ తెలిపింది. వాస్తవిక ఘటనల స్ఫూర్తితో, సహజమైన వాతావరణంలో ఈ సినిమాను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాతలు వెల్లడించారు.

ఈ సినిమాలో మాధవ్ సరసన దీపా బాలు హీరోయిన్‌గా నటిస్తోంది. వికాస్ వశిష్ఠ, వినోద్ కుమార్, దయానంద్ రెడ్డి, రూపా లక్ష్మి వంటి నటులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రశాంత్ విహారి సంగీతం సమకూరుస్తున్నారు.

# చూపు తిప్పనివ్వని అందాల స్టార్ కిడ్



బాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న యంగ్ స్టార్స్‌లో ఎక్కువ శాతం స్టార్ కిడ్స్ అనడంలో సందేహం లేదు. ఇండస్ట్రీకి ప్రతి ఏడాది ఎంతో మంది స్టార్ కిడ్స్ పరిచయం అవుతూ ఉంటారు. అయితే స్టార్ బ్యాక్ గ్రౌండ్ ఉన్నంత మాత్రాన వారు ఇండస్ట్రీలో కొనసాగడం సాధ్యం కాదు. వారిలో ప్రతిభ, అందం, ఇంకా అణుకువ ఉంటేనే ఇండస్ట్రీలో ఉంటారు. ప్రతి ఏడాది ఎంట్రీ ఇచ్చిన స్టార్ కిడ్స్ లో దాదాపుగా సగం మంది ఇండస్ట్రీ బయటకు వెళ్లి పోతారు. అలా నెపో కిడ్ గా ఎంట్రీ ఇచ్చిన అనన్య పాండేను మొదట అంతా చాలా తక్కువ సమయంకే కనిపించకుండా పోతుందని అంతా భావించారు. కానీ తన ప్రతిభ చూపిస్తూ, అందాల ఆరబోత చేస్తూ, సోషల్ మీడియా ద్వారా, వెండి తెరపై తనదైన సత్తా చాటడం ద్వారా బాలీవుడ్‌లో మెల్ల మెల్లగా స్టార్ హీరోయిన్స్ స్థాయికి చేరుకునేందుకు గాను తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. కేసరి 2 తో వచ్చిన అనన్య పాండే ఆకట్టుకునే అందం ఉన్నప్పటికీ ఈ అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుస సినిమాలు చేయాలి అనుకున్న సమయంలోనే కరోనా వల్ల ఈమె ప్లాన్స్ రివర్స్ అయ్యాయి. అంతే కాకుండా ఇష్టం లేకుండా చేసిన లైగర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. విజయ్ దేవరకొండ హీరోగా పూరి దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ మిగిల్చింది. దాంతో కాస్త జాగ్రత్త పడ్డ ఈ అమ్మడు బాలీవుడ్‌లోనే సినిమాలు చేయడం మొదలు పెట్టింది. ఈ ఏడాది ఇప్పటికే కేసరి 2 సినిమాతో వచ్చిన అనన్య పాండే వచ్చే ఏడాది మరో రెండు మూడు సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అవకాశాలు ఉన్నాయి. ఈ అమ్మడికి హిట్ లేకున్నా వరుస ఆఫర్లు రావడంకు కారణం ఈమె అందం అనడంలో సందేహం లేదు. రెగ్యులర్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం అందరికీ తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో 26.5 మిలియన్‌ల ఫాలోవర్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 26.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటో షేర్ చేసినా నిమిషాల్లో వైరల్ అవుతుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఎలాంటి డ్రెస్ వేసినా అనన్య పాండే చూపు తిప్పనివ్వదు. అలాంటి అనన్య పాండే ఈసారి థైస్ ను చూపిస్తూ కవ్వించే విధంగా ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆగి మరీ ఈ అమ్మడి ఫోటోలు చూసే వారు చాలా మంది ఉన్నారు. సింపుల్ హెయిర్ స్టైల్ తో, డీసెంట్ మేకోవర్‌తో అనన్య పాండే ఈ ఔట్ ఫిట్ లో భలే ఉంది అంటూ అభిమానులతో పాటు, సోషల్ మీడియాలో ఆమెను ఫాలో అయ్యే వారు, అంతే కాకుండా నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న లేడీకి కమర్షియల్ బ్రేక్ తప్పనిసరిగా రావాలంటూ కోరుకుంటున్నాం అంటున్న వారు చాలా మంది ఉన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613